క్లుప్తంగా

9 నుంచి ఉగాది వేడుకలు

పాతపట్నం: స్థానిక ఆల్ ఆంధ్రా రోడ్డు సమీపంలోని షిర్డీ గిరిపై ఉన్న షిర్డీ సాయి బాబా ధాన్య మందిరంలో ఈ నెల 9 నుంచి 17వ తేదీ వరకు ఉగాది వసంతోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ మేరకు బాబా సేవా సంఘం సభ్యుడు తారకేశ్వరరావు శనివారం తెలిపారు. 9న చామర్తి వెంకట జగన్నాథాచార్యులుతో పంచాంగ శ్రావణం, 10న విద్యార్థులకు వ్యాచ రచన పోటీలు, 11న భక్తి పాటల పోటీలు, 12న చిత్రలేఖనం పోటీలు, 13న భగవద్గీత శ్లోకాల పోటీలు, 14న ముగ్గుల పోటీలు, 15న వక్తృత్వ పోటీలు, 16న నీతి కథల పోటీలు, 17న తేదీన సీతారామ కల్యాణంతోపాటు విచిత్ర వేషధారణలు, శాస్త్రీయ సంగీతం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి


కంప్యూటర్ తరగతులను పరిశీలిస్తున్న హెచ్ఎం కేశవరావు

హిరమండలం: ఒకేషనల్, టెక్నికల్ కోర్సుల వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం టి.కేశవరావు అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్స్ అదనపు సబ్జెక్టుగా చదువుకున్న పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం తెలిపారు. పాఠశాలలో శనివారం నిర్వహిస్తున్న కంప్యూటర్ కోర్సు తరగతులను పరిశీలించారు. ఇక్కడ చదివిన విద్యార్థులకు ఏపీఆర్జేసీ, పాలిసెట్, ఇతర పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు హెచ్ఎం తెలిపారు.

258 మందికి వైద్య సేవలు


వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

పాతపట్నం: మండలంలోని అంతరాబ గ్రామ సచివాలయం వద్ద శనివారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 258 మంది రోగులకు బైదలాపురం పీహెచ్సీ వైద్యుడు జి.సదాశివ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. ఈఓ కూర్మారావు, కంటి వైద్యురాలు రత్నప్రియ, రామారావు, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణపై ఫిర్యాదు


చెరువులో ఏర్పాటు చేసిన గట్టు

సారవకోట: మండలంలోని మహాశింగి పంచాయతీ గొల్లపేటలో గల సర్వే నంబర్ 281లో ఉన్న గొల్లలబంద చెరువులో గ్రామానికి చెందిన ఇప్పిలి ప్రభావతి ఆక్రమణకు పాల్పడిందని తహసీల్దార్‌కు స్థానికులు శనివారం ఫిర్యాదు చేశారు. 5.69 ఎకరాల విస్తీర్ణం గల ఈ చెరువులో సుమారు 10 సెంట్ల వరకు ఇటీవల చెరువు గట్టును పొలంలో కలిపివేశారని సచివాలయంలో కూడా ఫిర్యాదు చేశారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. దీనిపై సంబంధిత వీఆర్వో, సర్వేయర్లతో దర్యాప్తు చేయించి, తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలియజేశారు.

గ్రామ సర్వేయర్‌పై ఫిర్యాదు


సర్వేయర్‌పై ఫిర్యాదు చేస్తున్న బాలకృష్ణ

సారవకోట: మండలంలోని పెద్దలంబ సచివాలయ పరిధిలో సర్వేయర్‌గా పనిచేస్తున్న చిరంజీవిపై తహసీల్దార్ భాగ్యవతికి అదే గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి కొండాల బాలకృష్ణ శనివారం ఫిర్యాదు చేశారు. సర్వేయర్ విధులు సరిగా నిర్వర్తించడం లేదని, నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై తహసీల్దార్ స్పందించారు. సర్వేయర్‌పై ఇప్పటికే పలు ఫిర్యాదులు అందాయన్నారు. సదరు సర్వేయర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఇదివరకే సర్వే శాఖ ఏడీకి లిఖితపూర్వకంగా తెలియజేశామన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు


కారును తనిఖీ చేస్తున్న ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది

ఆమదాలవలస: పాలకొండ - శ్రీకాకుళం ప్రధాన రహదారి శివారున ఉన్న ఫ్లై ఓవర్ సమీపంలో ఎస్ఐ కె.వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం వాహన తనిఖీ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు నిబంధనల మేరకు అన్ని పత్రాలూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్తే సంబంధిత పత్రాలు కలిగి ఉండాలన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ కొరసవాడ


కొరసవాడ గ్రామ సచివాలయం

గ్రామ జనాభా	4,948 మంది	డీబీటీ ప్రయోజనం	రూ.19,51,28,882	నాన్ డీబీటీ ప్రయోజనం	రూ.4,75,39,474


నాడు-నేడు ద్వారా అభివృద్ధి చేసిన ఎంపీపీ పాఠశాల(ఎ)


రైతు భరోసా కేంద్రం


కొరసవాడలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం

- పల్లెల్లోనే ప్రభుత్వ సేవలు
- రూపురేఖలు మారిన గ్రామాలు



పాతపట్నం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పల్లెల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ప్రతీ చిన్న అవసరానికి మండల కేంద్రాలకు వెళ్లి రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఈ ప్రభుత్వం ఫుల్‌స్టాఫ్ పెట్టింది. సచివాలయాల వ్యవస్థ ద్వారా పాలన గ్రామ స్థాయికి తెచ్చి అవినీతి రహిత విధానానికి నాంది పలికింది. దశాబ్దాల కాలంగా జరగని అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో జరిగింది. మండలంలోని కొరసవాడ సచివాలయం దీనికి ఉదాహరణ. ఈ సచివాలయ పరిధిలోని కొరసవాడ, శివరాంపురం గ్రామాలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాయి.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు..

- ఈ ఐదేళ్ల కాలంలో కొరసవాడ సచివాలయం పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా సుమారు రూ.24.27 కోట్ల ప్రయోజనం కలిగింది.
- రూ.95 లక్షలతో గ్రామ సచివాలయం, ఆర్బీకే, ఆరోగ్య కేంద్రం, బల్క్ మిల్క్ కేంద్రం నిర్మించారు.
- రూ.95 లక్షలతో కొరసవాడలో జల్ జీవన్ మిషన్ ద్వారా రక్షిత మంచినీటి పథకం నిర్మాణంతోపాటు ఇంటింటికీ కుళాయిలు, రెండు ట్యాంకులు ఏర్పాటు చేశారు.
- నాడు-నేడు ద్వారా కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రూ.69 లక్షలతో, కొరసవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎ)ను రూ.21.8 లక్షలతో నిర్మాణం చేపట్టారు.
- రూ.3.55 లక్షలతో కొరసవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎ) ప్రహరీ నిర్మాణం.
- ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పంచాయతీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణం.
- శివరాంపురం గ్రామానికి రూ.23 లక్షలతో రహదారి ఏర్పాటు.
- కొరసవాడ కర్ణం వీధి, బ్రహ్మణం వీధిలో రూ.12 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం.


కొరసవాడ బాబా మందిరం వీధిలో డ్రైనేజీ


కొరసవాడలో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు

సంక్షేమానికి పట్టం కట్టండి


పోలాకి: రాళ్లపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


పొందూరు: తుంగపేటలో ఎన్నికల ప్రచారాన్ని చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి


కొత్తూరు: మెట్టూరు బిట్-3 ఆర్ఆర్ కాలనీలో ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పొందూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. తుంగపేటలో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం జగన్ పాలన కొనసాగితే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు మరోసారి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పార్టీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్, నాయకులు పాల్గొన్నారు.

ఆమదాలవలస రూరల్: ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని జీకేవలస, కర్నేనపేట గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్ తిర్లంగి రామారావు, నక్క కన్నబాబు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగన్‌కు ప్రజలు, దేవుడు ఆశీస్సులున్నాయి.

పోలాకి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు, దేవుడి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రాళ్లపాడు, ముప్పిడి, రాల్లపాడు కాలనీల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, నాయకులు పాల్గొన్నారు.

నరసన్నపేట మండలంలో..

నరసన్నపేట: మండలంలోని చోడవరం, గెద్దవానిపేట, ముద్దాడపేట, కొబగాం గ్రామాల్లో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చోడవరం, ముద్దాడపేటల్లో ఎమ్మెల్యే కుమారులు కృష్ణచైతన్య, రామలింగన్నాయుడు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎంపీటీసీ పంగ శ్రీరాములు, పార్టీ నాయకులు అంపోలు సుధ, సతీష్ పాల్గొన్నారు.


ఆమదాలవలస రూరల్: జీకేవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం


నరసన్నపేట: చోడవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నీరాజనం..

కొత్తూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రజలను కోరారు. మండలంలోని మెట్టూరు బిట్-3 వంశధార నిర్వాసిత కాలనీలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయ, పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కల్లటలో..

హిరమండలం: మండలంలోని కల్లట, కల్లట కాలనీల్లో గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ యువనేత, ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు శ్రావణ్ శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, సర్పంచ్ లావేటి లీలావతి, ఉప సర్పంచ్ జి.గోవిందరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బూర్జ మండలంలో..

బూర్జ: మండలంలోని మదనాపురం, లక్కుపురం, బూర్జ, అల్లెన, డొంకలపర్త, వావాం, మామిడివలస, పెదలంకాం, లాభాం, గుత్తావల్లి, కాళపర్త, చీడివలస, కొల్లివలస గ్రామాల్లో శ్రీకాకుళం వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సోదరుడు పేరాడ రమేష్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్, మండల సచివాలయ కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని విజయానికి సహకరించండి

సరుబుజ్జిలి: ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ విజయానికి ప్రజలంతా సహకరించాలని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ కోరారు. మండలంలోని విజయరాంపురం, కె.జె.పేట గ్రామాల్లో సర్పంచ్ బెండి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.


హిరమండలం: కల్లటలో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి శ్రావణ్


బూర్జ: లక్కుపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పేరాడ రమేష్, నాయకులు


సరుబుజ్జిలి: కె.జె.పేటలో ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవినాగ్

ఓటే వజ్రాయుధం

హిరమండలం: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని వెలుగు ఏపీఎం వి.శ్రీరామచంద్రమూర్తి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెలుగు, సచివాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

పాతపట్నం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వెలుగు ఏపీఎం ఎం.మనోరత్నం అన్నారు. పాతపట్నంలోని తెలుకల వీధిలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. వెలుగు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వెలుగు ఏపీఎం కమలకుమారి పాండ్యన్ తెలిపారు. మండల కేంద్రంలో మహిళా సంఘాల సభ్యులతో కలిసి అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనదన్నారు. వెలుగు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 150 టీడీపీ కుటుంబాల చేరిక

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్-3 వంశధార పునరావాస కాలనీ (ఇరపాడు)కి చెందిన 150 టీడీపీ కుటుంబాలు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దాసరంకి మంగన్న, బడ్రొతు గోపాల్, బూరాడ శ్రీనివాసరావు, సొంట్యాన సాయిరాజు, దారపు సవరయ్య, ముంజేటి రమణమ్మ, ముంజేటి దుర్గారావు, పార్న తవుడు, పి.శ్రీరాములు, అడవరపు శ్రీరాములు, దాసరంకి సవరయ్య, బడ్రొతు రాంబాబు, సివిడి గోపి, నడగాన వీరన్న, వావిలపల్లి సూర్యనారాయణ, ముంజేటి సూర్యనారాయణ, పెద్దమడి ప్రసాద్, దాసరంకి సంజీవరావు తదితరులు ఉన్నారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు సొంట్యాన తమ్మినాయుడు, పిన్నింటి శేషగిరి సమక్షంలో వీరంతా చేరారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, కలమట రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, జిల్లా కార్యదర్శ బూర్లె శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి పంకజదాస్, సర్పంచ్‌లు కుంచాల రత్నాలు, నాగేంద్ర, బాలకృష్ణ, ధర్మారావు, సాధుబాబు, వెంకటరావు, బోర సింహాద్రినాయుడు, కొంచాడ వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీనారాయణ, కుంచాల నూకరాజు, పార్టీ సీనియర్ నేతలు అగతమూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా


సారవకోట: రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేస్తున్న వలంటీర్లు


పాతపట్నం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద రాజీనామా పత్రాలు చూపిస్తున్న ఆర్.ఎల్.పురం వలంటీర్లు


ఎల్.ఎన్.పేట: రాజీనామా చేసిన తురకపేట గ్రామ వలంటీర్లు


సరుబుజ్జిలి: ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

సారవకోట: మండల కేంద్రంలోని సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామ వలంటీర్లు 18 మంది శనివారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ రాంబాబుకు అందజేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

పాతపట్నం: పాతపట్నం-1 సచివాలయానికి చెందిన ఏడుగురు వలంటీర్లు, ఆర్.ఎల్.పురం గ్రామ సచివాలయానికి చెందిన 11 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. స్థానిక ఎంపీడీఓ కె.రామకృష్ణరాజుకు రాజీనామా పత్రాలను అందజేశారు. కొరసవాడ గ్రామ సచివాలయానికి చెందిన 21 మంది వలంటీర్లు సచివాలయ సెక్రటరీ కృష్ణంరాజుకు రాజీనామా పత్రాలను అందజేశారు.

మెళియాపుట్టి: మండలంలోని పెద్ద పద్మాపురం గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ ఎన్ని దివాకర్ తన విధులకు రాజీనామా చేశారు. పంచాయతీ కార్యదర్శికి రాజీనామా లేఖను అందజేశారు.

ఆమదాలవలస రూరల్: మండలంలోని శ్రీనివాసాచార్యులపేట గ్రామ సచివాలయం పరిధిలో గల 13 మంది వలంటీర్లు తమ రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి బగాది నాగరాజుకు అందజేశారు. కణుగులవలస గ్రామ సచివాలయం పరిధిలో 12 మంది గ్రామ వలంటీర్లు రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి సీపాన హరీష్‌కు అందించారు. చీమలవలస గ్రామ సచివాలయం పరిధిలో 10 మంది వలంటీర్లు తమ రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి పప్పల రాముకు అందజేశారు.

నరసన్నపేట: మండలంలోని బొరిగివలస, పోతయ్యవలస, సత్యవరం సచివాలయాలకు చెందిన 32 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఎంపీడీఓ రామకృష్ణకు రాజీనామా పత్రాలు అందించారు.

ఎల్.ఎన్.పేట: మండలంలోని పెద్దకొల్లివలస గ్రామ సచివాలయం పరిధిలోని మోదుగువలస ఆర్ఆర్ కాలనీ పరిధిలో ఎనిమిది మంది, తురకపేట గ్రామ సచివాలయం పరిధిలో తురకపేట, కృష్ణాపురం గ్రామాలకు చెందిన ఎనిమిది మంది గ్రామ వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

సరుబుజ్జిలి: మండలంలోని 14 గ్రామ సచివాలయాల నుంచి 183 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ జి.రత్నంకు అందించారు. తాము స్వచ్ఛందంగా విధులు నిర్వహిస్తున్నామని, వలంటీర్ల పట్ల చంద్రబాబు కూటమి వ్యవహరించిన తీరుకు నిరసనగా తమ విధులకు రాజీనామాలు చేస్తున్నట్లు వెల్లడించారు.


మెళియాపుట్టి: సెక్రటరీకి రాజీనామా పత్రం అందజేస్తున్న వలంటీర్ ఎన్ని దివాకర్


ఆమదాలవలస రూరల్: శ్రీనివాసాచార్యులపేటలో రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు


నరసన్నపేట: ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న బొరిగివలస వలంటీర్లు

పోలింగ్ శాతం పెంచాలి


మాట్లాడుతున్న ఆర్వో రామ్మోహన్‌రావు

నరసన్నపేట: నియోజకవర్గంలో సాధారణ పోలింగ్ శాతం 80గా ఉందని దీనిని పెంచాలని నరసన్నపేట ఆర్‌ఓ రామ్మోహన్‌రావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 290 మంది బీఎల్ఓలతో శనివారం సమావేశం నిర్వహించారు. ప్రతీ పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ శాతం మెరుగుపడాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల జాబితాను స్వచ్ఛీకరణ చేశామన్నారు. మృతులను, వలస వెళ్లిన వారిని తొలగించామన్నారు. రెండు చోట్ల ఓట్లు ఉంటే ఒకచోట తీసివేశామన్నారు. ఓటర్లను చైతన్య పరిచి, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పోలింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ప్రతి ఓటరకూ ఈవీఎంలపై అవగాహన పెంచాలని ఆదేశించారు. పోలింగ్ బూత్‌ల్లో అన్ని సౌకర్యాలూ ఉండేలా చూసుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే ముందస్తుగా తెలియజేయాలన్నారు. తహసీల్దార్లు కనకారావు, నాగమ్మ, భాగ్యవతి పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

బూర్జ: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఆమదాలవలస సీఐ దివాకర్ అన్నారు. మండలంలోని ఉప్పినివలసలో శనివారం స్థానిక పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆమదాలవలస ఎస్సై-2 ఐ.నాగరాజు, బూర్జ పోలీస్‌లు, ఉప సర్పంచ్ అనిల్ పాల్గొన్నారు.